
DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, ఆగస్టు 22, 2025





# కోకాపేట కేంద్రంగా అక్రమ నిర్మాణాలు






## 240 గజాల్లో ఆరేసి అంతస్థులు

- టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్రపోతున్నారా?
- జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగానే కట్టడాలు
- భారీ కట్టడాలు మాటున కోట్లల్లో చేతులు మారిన మామూల్లు
- భారీ నిర్మాణాల్లో కమర్షియల్ దందా
- హాస్టల్స్ నిర్వహిస్తూ అక్రమార్జన
- అబద్రత నడుమ విద్యార్థుల భవిష్యత్తు
- ఫైర్ సేఫ్టీ నిబంధనలు గాలికి
- ప్రమాదాలు జరిగితే ప్రాణాలకు నో గ్యారెంటీ



2

కోకాపేట కేంద్రంగా యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాల వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారులు,నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు, సరైన అనుమతులు లేకుండానే పూర్తిస్థాయి నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నియంత్రించే విషయంలో మునిసిపల్ అధికారులు మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది,భారీ ఎత్తున ముడుపులు స్వీకరించడం వల్లే మునిసిపాలిటీలోని కొందరు అవినీతిపరులు పరోక్షంగా సహకరిస్తూ అక్రమ నిర్మాణాల వ్యవహారంలో చూసి చూడనట్లుగా పోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోకాపేటలో జరుగుతున్న అక్రమ దందా తో ఓవైపు ప్రభుత్వ ఆదాయానికి గండిపడ్డమే కాకుండా మరో వైపు ఓ కమర్షియల్ దందానే అక్కడి నడుస్తుంది.







# కోకాపేట కేంద్రంగా అక్రమ నిర్మాణాలు




## 240 గజాల్లో ఆరేసి అంతస్థులు

- టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్రపోతున్నారా?
- జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగానే కట్టడాలు
- భారీ కట్టడాలు మాటున కోట్లల్లో చేతులు మారిన మామూళ్లు
- భారీ నిర్మాణాల్లో కమర్షియల్ దందా
- హాస్టల్స్ నిర్వహిస్తూ అక్రమార్జన
- అబద్రత నడుమ విద్యార్థుల భవిష్యత్తు
- ఫైర్ సేఫ్టీ నిబంధనలు గాలికి
- ప్రమాదాలు జరిగితే ప్రాణాలకు నో గ్యారెంటీ



### అందరూ మౌనంగానే ఉన్నారు

కోకాపేటలోని కేవలం 240 గజాల్లో ఆరేసి అంతస్తుల నిర్మాణాలు, పెంట్ హౌస్ లో, సెల్లార్లు అడ్డగోలుగా నిర్మించినా,దాదాపు అన్ని శాఖల అధికారులు మౌనావ్రతాన్నే పాటిస్తున్నారు. కళ్ళముందు అక్రమాలు యదేచ్ఛక సాగుతూపోతున్న అటు జిహెచ్ఎంసి అధికారులతో,పాటు ఇటు రెవెన్యూ, విద్యుత్ శాఖ,ఫైర్ సేఫ్టీ,అధికారులు కళ్ళున్నా చూడలేని గుడ్డి వారు మాదిరిగా వ్యవహరించుకుంటూ పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ అక్రమార్కులపై దృష్టి పెట్టి విచారణ చేస్తే అనేక అడ్డగోలు దందాలు భవిష్యత్తులో జరగకుండా నియంత్రించే అవకాశం ఉంటుంది.



**హైదరాబాద్ ,ఆగస్టు 20,(డిడి9 వార్త):** హైదరాబాదులోని అత్యంత ప్రాచుర్యం పొందిన కోకాపేట ఏరియాలో సాగుతున్న అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని హాస్టల్లో నిర్వహణ వివాదాస్పదంగా మారుతుంది. జిహెచ్ఎంసి,టౌన్ ప్లానింగ్ శాఖల అనుమతులను వెక్కిరిస్తూ ఈ ప్రాంతంలో సాగుతున్న అడ్డగోలు నిర్మాణాలు,అధికారుల పాలనా వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రమాదాలకు అనువుగా నిర్మించేస్తున్న భారీ నిర్మాణాల పట్ల అధికార యంత్రాంగం మౌనంగా ఉండడంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పోతున్నారు.కోకాపేట ప్రాంతంలో వందకు పైగా భారీ కట్టడాల్లో ఒక్కొక్క నిర్మాణాన్ని కేవలం 240 గజాల్లో నిర్మించారంటే, అక్కడ అవినీతి ఏ స్థాయిలో నెలకొని ఉందో అర్థం చేసుకోవచ్చు, 240 గజాల్లో భారీ కట్టడాలు నిర్మించడానికి అసలు అనుమతులే ఉండవు. కేవలం G+2 మాత్రమే అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.అలాంటిది 240 గజాల్లో ఆరేసి అంతస్తుల తో పాటు,పెంట్ హౌస్ లు,సెల్లార్లు నిర్మించేస్తూ ఒక కమర్షియల్ దందాకు నిర్మాణదారులు శ్రీకారం చుట్టేస్తున్నారు. ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ లో అధికారులు మాత్రం తమకేమి తెలియనట్లుగానే మొద్దు నిద్రను నటిస్తున్నారు. జిహెచ్ఎంసి నిబంధనలు ప్రకారం నిర్మాణాలు జరగాల్సి ఉండగా ఇక్కడ మాత్రం నిర్మాణదారుల సొంత ఎజెండా తోని అక్రమ కట్టడాలు అడ్డు అదుపు లేకుండా వెలుస్తున్నాయి. ఏ శాఖ అధికారులతో సంబంధం లేకుండా తమకు నచ్చినట్లు తమకు ఇష్టమైనట్లు నిర్మాణాలను చేపట్టేస్తున్న అక్రమార్కులు వాటిని వ్యాపార మార్గలుగా మార్చుకుంటూ కోట్లు గడిస్తున్నారు. గృహ అవసరాల నిమిత్తం అనుమతులను తీసుకుంటూ ఆ తర్వాత G+6, సెల్లార్,పెంట్ హౌస్ లు, రకరకాల పద్ధతుల్లో తమకు అనుకూలమైన నిర్మాణాలు చేపడుతూ ఆపై వాటిని వ్యాపార దృక్పథంతో నిర్వహిస్తూ పోతున్న అక్రమార్కుల పట్ల జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు దృష్టి సారించి విచారణ చేపట్టినట్లయితే,అనేక అక్రమాలు వెలుగు చూసే అవకాశాలు ఉంటాయి.



### హాస్టల్స్ నిర్వహణ మాటున కమర్షియల్ దందా

నివాస గృహాల నిర్మాణం పేరుతో అనుమతులు తీసుకొని కమర్షియల్ కాంప్లెక్స్ నిర్వహించిన నిర్మాణదారులు ఆయా కాంప్లెక్స్లను హాస్టల్స్ నిర్వహణ చేపట్టడం వివాదాస్పదంగా మారుతుంది. G+2 అనుమతులతో నిర్మాణాలను చేపట్టి G+6 లుగా నిర్మించి వాటిని విద్యార్థులకు ఐటి ఉద్యోగులకు అద్దెలకు ఇచ్చి కోట్ల రాబడిని రాబట్టుకుంటున్నారు. వందలాది భవనాల్లో వేలాది మంది విద్యార్థులు అద్దెలకు ఉంటున్నారు. భద్రత ప్రమాణానికి దూరంగా...నిబంధనలకు విరుద్ధంగా..ఫైర్ సేఫ్టీ లేకుండా నిర్మించిన భవనాల్లో వందలాదిమంది విద్యార్థులు,ఉద్యోగులు ఉండడం ప్రమాదకరమనే విషయం అధికారులు ఎందుకు గుర్తించలేకపోతున్నారు.అసలు ఇంటి నిర్మాణాల కోసం అనుమతులు పొందిన భవనాలను,కమర్షియల్ నిర్మాణాలుగా చేపట్టిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. వందలాది మంది విద్యార్థుల ప్రాణాలకు భరోసా ఇవ్వకుండా కేవలం ధనార్జన ధ్యేయంగా,అక్రమ కట్టడాలను అద్దెలకిస్తూ,అడ్డగోలు దందా చేస్తున్న నిర్మాణదారులపై చర్యలు తీసుకునేవారు లేకపోవడంతో కోకాపేట కేంద్రంగా వందలాది అడ్డదారి నిర్మాణాలు ఇప్పటికే జరిగిపోయాయి. నిబంధనలకు విరుద్ధంగా వందల సంఖ్యల్లో నిర్వహించిన ఈ భవనాల వలన ఆయా ప్రాంతాలు ట్రాఫిక్ సమస్యలు లాంటివి ఉత్పన్నం అవుతున్నాయి. ఆ భారీ భవనాల్లో ఏదైనా ప్రమాదం జరిగితే అందులో ఉండే విద్యార్థులు,ఐటి ఉద్యోగులు, ప్రాణాలు పణంగా పెట్టాల్సిందే కనీసం సెట్ బ్యాగులు కూడా లేకుండా నిర్మాణాలు జరిగిపోవడంతో దురదృష్టవశాత్తు ఏదైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే అందులో ఉన్న వారిని రక్షించడం అసాధ్యమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి